తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
19 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## పెద్దపల్లి పట్టణ కేంద్రంలోనీ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని, వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాతా శిశు పేషెంట్స్ కి అందుతున్న సేవలు, రేడియాలజీ విభాగం, గైనకాలజీ విభాగం, లేబర్ రూమ్, ఆప్తామాలజీ విభాగం, ఆర్థోపెడిక్స్ విభాగం, ఫార్మసీ లను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో ప్రసవాలు దగ్గర ఉన్న మహిళలను ఈ.డీ.డీ క్యాలెండర్ ద్వారా గుర్తించి వారికి హెల్ప్ డెస్క్ ద్వారా ముందస్తుగానే ఫోన్ కాల్స్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధిగా సూపరింటెండెంట్ అనుమతితో మాత్రమే సెలవుల పై వెళ్లాలని అన్నారు.యూ.ఎస్.జి, టిఫా స్కానింగ్, ఓపి సేవల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. లేబర్ రూమ్లో శుభ్రత పాటించాలని అన్నారు. మేటర్ నటి వార్డులలో రోగులతో మాట్లాడుతూ మందులు సమయానికి అందుతున్నాయా, నర్సింగ్ సిబ్బంది స్పందన గురించి ఆరాధించిన కలెక్టర్ రోగులనుంచి వచ్చిన స్పందన పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆప్తామాలజి విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాకో పరికరం పనితీరు గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పరికరం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అవసరమైన ప్రజలు దీని ద్వారా అవసరమైన వైద్య సేవలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నెలకు 60 నుంచి 70 వరకు ఆర్థోపెడిక్ ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఫార్మసీ లో మందుల తరపున విధానం పై ఆరా తీశారు. ఫార్మసీ స్టాక్ క్రమ పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని వెయిటింగ్ ఏరియాలో రోగుల సౌకర్యార్థం సీటింగ్ సామర్థ్యం పెంచాలని, వ్యక్తిగత వస్తువులు పెట్టుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆర్ ఎం ఓ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్ నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ సాయి ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు లింకేజ్ రికవరీలు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)**
మార్చి 31 వరకు బ్యాంక్ లింకేజ్, రికవరీలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లాలో బ్యాంక్ లింకేజ్ రికవరీలపై సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఛాంబర్లో నిర్వహించారు.ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ మధుమోహన్, పీడీ మెప్మా, డీఆర్డీఓ సురేందర్, అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి, జెడ్ఎం స్త్రీనిధి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో బ్యాంక్ లింకేజ్ పురోగతి, రుణాల మంజూరు, రికవరీల స్థితిగతులపై సమగ్రంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఈ నెల మార్చి 31వ తేదీ నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా,పెండింగ్లో ఉన్న రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయంతో పని చేసి, జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేయాలని తెలిపారు.సంబంధిత అధికారులు లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ సురేందర్, మెప్మా పిడి , అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, సెం్ర స్త్రీస్త్రీస్త్రీస్త్రీ నిధి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

❍ భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం

❍ జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :**
జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ ,హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీలి తో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు.జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### గంభీరావుపేట సీహెచ్ సీని పరిశీలించిన కలెక్టర్

**గంభీరావుపేట, మార్చి18(జనంసాక్షి);**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, వాడు సభ్యులు,డాక్టర్ సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బచ్‌పన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 18 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో శ్రీ పరాభవనామ సంవత్సర ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ ఉగాధి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సుధారాణి ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలే జీవితంలో కూడా ఎదురయ్యే వివిధ సంఘటనలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని చక్కగా వివరించారు. విద్యార్థులు షడ్రుచుల సమ్మేలనమైన ఉగాది పచ్చడిని తయారు చేశారు. చేదు, పులుపు, తీపి, ఒగరు తదితర రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారులందరికి పంపిణీ చేశారు. ఆనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో అలరించారు. ఆనంతరం ఉగాది పచ్చడిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది నసీమాబేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతశ్రీ, హారిక, అనూష, మాధవి, సంధ్య, పిఈటి అశోక్ పోషకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఏరియా ఎస్ఓటుజీఎం రాముడు, సేవా అధ్యక్షురాలు వనజా



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 18 (జనంసాక్షి) :** మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు అన్నారు. సింగరేణి ఆర్జీ-2 ఏరి యాలో బుధవారం ఎన్‌సీఓఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సేవా అధ్యక్షురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు పాల్గొన్నారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్యం, సాహసంతో విపత్తులను ఎదుర్కొని ముందుకు సాగాలని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అంతరిక్ష రంగం నుంచి భూగర్భ గనుల వరకు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ మహిళలకు అన్ని విభాగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వృత్తుల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే సింగరేణి నిర్వహించే అంతర్గత ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించి తదుపరి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఆనంతరం మహిళలు చేసిన నృత్యాలు చూపరులకు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, డీవైపీఎం వేణుగోపాల్, మాలోత్ లీలావతి, ప్రసాదిని, నరేందర్ రెడ్డి, షరీఫ్ మహమ్మద్, సేవా కో-ఆర్డినేటర్ గొర్రె అనుషా, సేవా సభ్యులు మంద మంజుల, కళావతి, క్లబ్ సేవా సభ్యులు కే. మంజుల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ



**ముస్తాబాద్ మార్చి 18( జనం సాక్షి)**మండల కేంద్రంలో ఐకెపి డిఆర్డిఏ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం గంభరావుపేట మండలం మహిళలకు ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ శిబిరానికి విచ్చేసిన మహిళలకుశ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యం సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేశారు. ఇట్టి ఉచిత శిక్షణ శిబిరాన్ని మహిళలంతా వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, చికోడు సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు పెద్దిండి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, ఆస రంజిత్, అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాకురాలు కూర సావిత్రి, సరూప, ,వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

## ప్రతిమ మెడికల్ కాలేజి వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

### ప్రతిమ వైద్య విద్యార్థుల ఇంటింటి సర్వే పై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు




**సైదాపూర్ మార్చి 18 (జనం సాక్షి)** సైదాపూర్ మండలము సోమారం గ్రామపంచాయతీని ప్రతిమ మెడికల్ కాలేజీ సామాజిక వైద్య శాస్త్ర విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం రోజున దత్తత తీసుకొని ఇంటింటి సర్వే చేపట్టి ఒక కుటుంబం వారిగా ఆర్థిక సామాజిక రుగ్మతలపై ఆరోగ్య పరంగా అనారోగ్యాల పట్ల చదువు లేక దీర్ఘకాలిక సమస్యలను హెల్త్ ప్రొఫైల్ నమోదు చేసి వారి ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు ఇస్తూ వ్యాధి ప్రబలకుండా ఆహార పదార్థాలు గర్భిణీ స్త్రీలు ,టీబి ,బిపి షుగర్ స్త్రీలు ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించేందుకు ప్రతి మూడు లేదా నాలుగు నెలలకు ఒకసారి దత్తత గ్రామంలోని వైద్య సిబ్బంది విద్యార్థులచే అన్ని రకాలైన వ్యాధులను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ కందుల అనిత అంజి, ఉపసర్పంచ్ పిలుపునిస్తూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆశాభావం వ్యక్తం చేశారు దాంతోపాటు గ్రామంలోని వార్డుల ప్రకారం ప్రతి వార్డు ప్రతి ఇంటింటి హెల్త్ ప్రొఫైల్ నమోదు చేసినట్లు డాక్టర్ ఆరోరా వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరగోని సదానందం వార్డు సభ్యులు వీరగోని శిరీష,సంగీత,లక్ష్మీ, రజిత, పడాల తిరుపతి,మమత మరియు చిలివేరి రాములు పంచాయతీ కార్యదర్శి రాజీవ్ అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు ప్రతిమ మెడికల్ కాలేజీ వైద్యులు రవీందర్ వెంకటేష్ సూర్యం ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతా రెడ్డి మండల ఆర్గనైజర్ మండల జంపయ్య శోభ వినాకర్ ,మహిళలు వృద్ధులు సర్వేలో ఆసక్తిగా పాల్గొన్నారు

## మల్లారెడ్డిపేటలో గ్రామ కంఠం భూమిపై డీపీవో విచారణ



**గంభీరావుపేట మార్చి 18 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో గ్రామ కంఠం భూమిపై డీపీవో (జిల్లా పంచాయతీ అధికారి) షర్ఫుద్దీన్ విచారణ నిర్వహించారు. గ్రామ కంఠం భూమి ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత రికార్డులను పరిశీలించిన డీపీవో షర్ఫుద్దీన్, భూమి సరిహద్దులను గుర్తించి వివరాలు సేకరించారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామ అవసరల కోసం గ్రామ కంఠం భూమి ని వినియోగించలని, గ్రామ ప్రజల సామూహిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ కంఠం భూమిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు,, క్రీడా మైదానాలు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామ కంఠం భూమిపైచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఇక్కడ ఎంపీఓ శరత్, తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన జ్యోతి హై స్కూల్ విద్యార్థిని కి 47వ ర్యాంక్



**కమ్మర్పల్లి మార్చ్ 18(జనంసాక్షి )** విజ్ఞాన జ్యోతి హై స్కూల్ విద్యార్థిని కండ్లి అపూర్వ 2026-27 సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ ఫలితాలలో ఆల్ ఓవర్ 47 వ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుతు చదువు పట్ల ఇష్టంతో చదివినప్పుడు ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చూపించినప్పుడు అద్భుతమైనటువంటి ఫలితాలు పిల్లలు సాధిస్తారని అన్నారు. ర్యాంక్ సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులను కూడా అభినందించారు. అపూర్వ ను పాఠశాలలో శాలువా మెమొంటో తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత హనుమాండ్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.సౌమ్య ఉపాధ్యాయురాలు జి.సరిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులు ప్రారంభించిన సర్పంచ్ శైలెందర్



**కమ్మర్పల్లి మార్చ్ 18(జనంసాక్షి )**మండలంలోని ఉప్లూర్ గ్రామంలో బుధవారం రోజున ఎనిమిదవ వార్డులో డ్రైనేజీ పై కల్వర్ట్ పనులను కొబ్బరికాయ కొట్టి గ్రామ సర్పంచ్ ఏనుగుందుల శైలెందేర్ ప్రారంభించారు. గ్రామంలోని ఎన్నో రోజులుగా డ్రైనేజీ పై కల్వర్టు లేకపోవడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ కల్వర్టు నిర్మాణంతో ఇబ్బందులు తొలిగిపోవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,ఉప సర్పంచ్ తక్కురి ముత్యం,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేడ్డబోయిన నరేందర్ వార్డు సభ్యులు అంజిత్,సురేష్, సాదుల్లా,అనిల్,సంతోష్,సతీష్, అజయ్ గౌడ్,వెంకట్ నాయకులు ఉబేద్,క్రాంతి,నజీర్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామలక్షణపల్లెలో గ్రామసభ



**ముస్తాబద్ మార్చి 18 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం రామలక్షణ పల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఆధ్వర్యంలో పాలక వర్గం సమావేశం గ్రామసభ నిర్వహిం చారు గ్రామసభలో సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఉపసర్పంచ్ పాక రామస్వామి వార్డు సభ్యులు ఆదే శాల మేరకు గ్రామంలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి గ్రామ ప్రజలకు అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, ఆశ వర్కర్ దేవలక్ష్మి, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

# ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



**గోదావరిఖని, జనంసాక్షి :** ఇటీవల కరీంనగర్ జిల్లాలోని కలెక్టరేట్ రోడ్ లోనీ కృషి ఫంక్షన్ హాల్ లో కనకం కుటుంబం ఆత్మయ సమ్మేళన కార్యక్రమాన్ని కనకం కుటుంబ సభ్యులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. కనకం కుటుంబం వ్యవస్థాపకులు కనకం రమణయ్య, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిటీ మెంబర్ కనకం వెల్ఫేర్ సొసైటీ కోశాధికారి కనకం విజయ్ తోపాటు అమరులైన కనకం కుటుంబ సభ్యులకు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించినారు. ఆ తరువాత వివిధ జిల్లాలు గ్రామాల నుండి వచ్చిన కనకం కుటుంబ సభ్యుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించినారు. కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనకం కుటుంబానికి సంబంధించిన మహిళామణులచే కేక్ కట్ చేయించి సంబరాలను జరుపుకున్నారు. భోజనాల అనంతరం కనకం కుటుంబం నుండి వివిధ రంగాలలో సేవ చేస్తున్న కనకం కుటుంబ సభ్యులను కనకం గోల్డెన్ స్టార్ పురస్కార్ 2026 లతో ఘనంగా సన్మానించినారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యులను కనకం ఆడబిడ్డలను కూడా కనకం ఆత్మీయ జ్ఞాపిక లతో సన్మానించినారు. భవిష్యత్తులో కనకం వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి విరాళాల సేకరణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు మొదలగు వాటి గురించి వక్తలు పలు సూచనలు చేసినారు. ముఖ్యఅతిథిగా హాజరైన కనకం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కనకం రమణయ్య మాట్లాడుతూ 2002వ సంవత్సరం నుండి కనకం సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకొని కుటుంబ సభ్యుల నుండి ప్రతినెల సేకరించిన విరాళాల ద్వారా కనకం కుటుంబంలోని నిరుపేదలకు వృద్ధులకు బాలికలకు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని భవిష్యత్తులో కూడా అందరం కలిసి మెలిసి కుటుంబాల ఐక్యతను పెంపొందించుకొని సేవా తత్వంతో కనకం అంటే బంగారం అనే పేరును సమాజంలో సార్థకతను చేయాలని మన కుటుంబ సభ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కష్టపడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతూ కుటుంబ సేవలోనూ సమాజసేవలోను ముందుండాలని ఆకాంక్షించినారు. ఈ యొక్కసమ్మేళనంలో కనకం కుటుంబానికి సంబంధించిన 200 మంది వరకు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కవి రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కనకం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనకం సమ్మయ్య సహాయ కార్యదర్శి కనకం శంకర్ బాబు కార్యదర్శి కనకం తిరుపతి కనకం సుధాకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకం నాగరాజు కమిటీ సభ్యులు కనకం అవినాష్ కనకం అనిల్ కనకం విద్యాసాగర్ కనకం వంశీ కనకం అశోక్ లతోపాటు సలహాదారులు కనకం కనకయ్య కనకం దేవస్వామి కనకం సారయ్య కనకం దేవరాజ్ కనకం సురేష్ కనకం సంపత్ కనకం సామ్సన్ అరిస్టాటిల్ రామ్ కుమార్ సినీ నటుడు కనకం వెంకట్ టిఆర్ఎస్ నాయకులు కనకం తిరుపతి మహిళా మణులు కనకం రాజేశ్వరి కనకం సుశీల కనకం తిరుమల కనకం స్నేహలత కనకం లక్ష్మి కనకం సునీత కనకం రాధిక కనకం సౌజన్య కనకం విమల కనకం శ్వేత కనకం వినోద మొదలగువారు పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 8 గంటలకు ముగిసినది.

## అనారోగ్య బాధితులకు అండగా

### మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని పలిమెల మండలం లోని బుడాయి గూడెం చెందిన కొవ్వూరి శారద కి రూ. 3.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శారద నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.00 లక్షలుమంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైద రాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుం బ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు దివంగత చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి సందర్బంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్, జిల్లా నాయకులు మచ్చగిరి రాము, జంగాపల్లి అజయ్, మల్లారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరిక్షలోట్రైడ్ నోబెల్ విద్యార్థి ప్రతిభ



**శంకరపట్నం మార్చి18 (జనంసాక్షి):** శంకరపట్నం మండలం కేంద్రము లోనీ ట్రైడ్ నోబెల్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పంజాల ఆధ్య అత్యుత్తమ ప్రతిభతో నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొంది పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ప్రవేశ పరీక్షలో 88.75 మార్కులు సాధించి జిల్లాలో 57వ ర్యాంకు సాధించింధి. పాఠశాల కరస్పాండెంట్ గుర్రం వెంకటేశం, ప్రిన్సిపాల్ ఎం.సి. మాధ్యూ విద్యార్థిని ఆధ్యను, అమె తల్లిదండ్రులు పంజాల రమేష్ సుమలతల అభినందించారు. ఆమె ఉజ్వల భవిష్యత్తుకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రైనేజీ సమస్యను పూర్తిచేసిన సర్పంచ్ దుర్గవ్వ నవీన్



**ముస్తాబాద్ మార్చి 18 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో చిర్రం తిరుపతి ఇంటి నుండి మంగలి ఎల్లయ్య ఇంటి వరకు డ్రైనేజీ సౌకర్యం లేక గత 10 సంవత్సరాలుగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ బైతీ దుర్గవ్వ నవీన్ ఆధ్వర్యంలో , అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీ వాసులకు హామీ ఇచ్చి, రెండు నెలలు గడవకముందే డ్రైనేజీ పనులను పూర్తి చేసి శాశ్వత పరిష్కారం అందించారు. సర్పంచ్ బైతి దుర్గమ్మ పాలకవర్గాన్ని కాలనీ వాసులు, గ్రామ ప్రజలు హృదయపూర్వకంగా అభినంది ంచారు. ఇలాంటి మరెన్నో అభివృద్ధి పనులు చేసి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.

## గుండెపోటుతో బిజెపి నాయకుడు మృతి



**ఎల్లారెడ్డిపేట, మార్చి 18, (జనంసాక్షి) :** గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ బిజిపి నాయకుడు మృతిచెందిన విషాద ఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన చందుపట్ల రాజిరెడ్డి (44) హనుమాన్ మాల ధరించి మంగళ వారం ఉదయం సన్నిధానంలో తన సహచారులతో కలిసి ఉన్నప్పుడు ఒక్కసారిగా కుప్పకూ లిపోయి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం అర్థరాత్రి మృతిచెందాడు. రాజిరెడ్డికి గుండెపోటు రావడంతో తోటి మిత్రులు ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హస్పిటల్‌లో చేర్పించి చికిత్సను అందించారు. గుండె వైద్య నిపుణులు సిపిఆర్ చేసి శ్వాసను తిరిగి తెప్పించారు. పరిస్థితి విషమించడంతో అదేరోజు రాత్రి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య, ఇంటర్ చదువుతున్న కూతురు, పదవ తరగతి చదువుతున్న కుమారుడు, తల్లి, సోదరుడు ఉన్నారు. రాజిరెడ్డి మృతిచెందిన ఘటనతో మండలంలో విషాదం చోటు చేసుకుంది.

## తండ్రి మృతదేహం

### ఇంట్లో కుటుంబ సభ్యుల కోరిక మేరకు పదవ తరగతి పరీక్షకు హాజరైన కొడుకు



**ఎల్లారెడ్డిపేట, మార్చి 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సందుపట్ల రాజిరెడ్డి హైదరాబాద్‌లో మంగళ వారం అర్థరాత్రి గుండెపోటుతో చికిత్స పొం దుతూ మృతిచెందగా మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున ఇంటికి తీసుకొని వచ్చారు. రాజిరెడ్డి మృతదేహానికి బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగిమింగుకొని రోడిస్తు ఉన్న మృతునికి కొడుకు ఆక్షిత్ రెడ్డి పదవ తరగతి పరీక్షలు ఉండడంతో కుటుంబ సభ్యులు పరీక్షకు వెళ్లాలని ప్రాదేయపడగా పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరిని కలిచివేస్తోంది. తండ్రి మరణించిన పుట్టెడు దు:ఖంలో కూడా తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రానికి వచ్చి ఆ విద్యార్థి పరీక్ష వ్రాయడం అందరిని కంటతడి పెట్టించింది.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు



**ఎల్లారెడ్డిపేట, మార్చి 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, రాజన్నపేట గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు బావికాడి రామ చంద్రం, టి. శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. ఉగాది పండగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపి, ఉగాది పచ్చడి చేసి విద్యార్థులతో కలిసి అందరు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, మౌలానా, సతీష్, సుస్మిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ మంజుల, అంగన్వాడీ టీచర్, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**ఎల్లారెడ్డిపేట, మార్చి 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత అకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిలువలు, వ్యాక్సిన్ క్యారియర్లు శీతలీకరణ ఏ విధంగా ఉందో పరిశీలించారు. టీకా ఇచ్చిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందిగా వైద్య సిబ్బందికి సూచించారు. ఉప కేంద్ర పరిధిలో గల 0–5 సంవత్సరాల పిల్లలకు సరైన కాలంలో టీకాలు ఇప్పించవలసిందిగా, కేంద్ర ఆరోగ్య పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవల్సిందిగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కార్తీక్ పాల్గొన్నారు.

## జీడీకే.11వ గనిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

### గని మేనేజర్ కు ఏఐటియుసి వినతిపత్రం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ బుధవారం గని మేనేజర్ కు ఏఐటియుసి పిట్ సెక్రటరీ నాయిని శంకర్ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఆర్జీ వన్ యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసి తో జరిపిన ఏరియా లెవల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఏరియా లోని ఖాళీగా ఉన్న టైమ్ రేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని కోరగా యాజమాన్యం అంగీకరించి, అట్టి ఖాళీలను భర్తీ చేయడానికి మైన్ ల మీదికి అర్జీ వన్ యాజమాన్యం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ జిడికే 11వ ఇంక్లైన్ గని మీద కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, లైన్ మెన్ పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు నోటీస్ బోర్డ్ లో పేర్కొన్నారు, మిగతా పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటనలో పేర్కొనలేనందున, ఖాళీగా ఉన్న టైమ్ రేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేసేందుకు త్వరగా నోటీస్ బోర్డ్ నందు ప్రకటించి భర్తీ చేయాలని కోరుతూ గని మేనేజర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. గని మేనేజర్ స్పందిస్తూ మిగతా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని నాయకులకు హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం చక్రపాణి, కుక్కల శ్రీనివాస్, గడ్డం బాలక్రిష్ణ, పొన్నం రంజిత్, శశాంక్, అడివి మల్లయ్య, అంగిడి రమేశ్, ఎం.కిరణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థన స్థలాలను సందర్శించిన సీపీ గౌష్ ఆలం

### భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు కీలక ఆదేశాలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 18 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనరు గౌష్ ఆలం బుధవారం రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా సీపీ నగరం లోని ప్రధాన ప్రాంతాలైన సాలెహ్ నగర్ ఈద్గా , సప్తగిరి కాలనీ ఈద్గా, కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ ముందుగల ఈద్గాలతోపాటు పలు ప్రార్థనా స్థలాలను సీపీ సందర్శించారు. సందర్శన అనంతరం సీపీ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈద్గాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈద్గాల వైపు వచ్చే రహదారులలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు, అవసరమైన చోట ముందస్తుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్థానిక ఏసీపీలు, సీఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేరళ స్కూల్‌లో గ్రాడ్యువేషన్ డే వేడుకలు

**సైదాపూర్, మార్చ్ 18: (జనం సాక్షి)** మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం రోజున ఓపెన్ హౌస్, గ్రాడ్యువేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, ఎం ఈ ఓ కట్ట రవీంద్ర చారీ, సర్పంచ్ లు మునిపాలా సునీతరవీందర్, మునిగంటి స్వప్నసంతోష్, స్కూల్ ప్రిన్సిపాల్ అనగోని తిరుపతి గౌడ్,ఉప సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గోపగోని నవీన్ కుమార్, ఉప సర్పంచ్ వినయ్, మాజీ సర్పంచ్ కొండా గణేష్, మాజీ ఎంపీటీసీ జంపాల సంతోష్, నాయకులు కూతురు విద్యాన్ రెడ్డి, మ్యాకల రాజు, బర్మవత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు




## కామారెడ్డి జిల్లాలో ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనం సాక్షి)** ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస ్,హైద రాబాద్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సహకా రంతో, బుధవారం కామారెడ్డి లోని అమృత గ్రాండ్ ఏసీ ఫంక్షన్ హాల్ లో ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం అవగాహన కార్యక్రమం విజయవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ సంప్రదాయ వృత్తులకు చెందిన 150కి పైగా కళాకారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం లక్ష్యాలు మరియు ప్రయోజనాలపై అవగాహన కల్పించబడింది. ఈ పథకం సంప్రదాయ కళాకారులు మరియు వృత్తిదారులను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వము ప్రారంభించిన ముఖ్యమైన పథకం. ఈ సందర్భంగా జి.ఎస్. బిస్త్, అసిస్టెంట్ డైరెక్టర్, హైదరాబాద్ మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం ముఖ్యాంశాలను వివరించారు. ఇందులో నైపుణ్యాభివృద్ధి శిక్షణ, టూల్‌కిట్ ప్రోత్సాహకం, తక్కువ వడ్డీతో రుణ సహాయం, డిజిటల్ లావాదేవీలు, బ్రాండింగ్ మరియు మార్కెట్ లింకేజీలు వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కళాకారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. లాలు నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జే.చంద్రశేఖర్, అలాగే డీఆర్‌డీఏ, డీపీఎంయూ మరియు బ్యాంకింగ్ సంస్థల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా లీడ్ డిస్ట్రిక్ట్




మేనేజర్ ద్వారా ఆర్థిక అవగాహనపై ప్రత్యేక సెషన్ నిర్వహించబడింది. ఇందులో బ్యాంకు రుణ పథకాలు, అవసరమైన పత్రాలు మరియు కళాకారులకు అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలపై వివరించారు. అదేవిధంగా ఉద్యమ్ నమోదు, డిజిటల్ చెల్లింపులు, క్యూఆర్ కోడ్ సృష్టి వంటి అంశాలపై కూడా పాల్గొన్న వారికి ప్రాక్టికల్ మార్గదర్శనం ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా కళాకారులకు వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధి, డిజిటల్ సామర్థ్యం మరియు ప్రభుత్వ మద్దతు పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు చురుకుగా పాల్గొని, ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం ప్రయోజనాలపై ఆసక్తి కనబరిచారు.

## వావిలాల రైతు వేదిక నందు వరి,మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలపై శిక్షణ కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్




**జమ్మికుంట, మార్చి 18 (జనం సాక్షి):** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలోని రైతు వేదిక నందు గ్రామ రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ బిటిటి హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో పంటల సాగులో నానో యూరియా ఉపయోగం వరి, మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంటలకు చీడపీడలు ఆశించకుండా ఉండడం కొరకు సూడోమొనాస్ ను పంట కాలంలో మూడుసార్లు పిచికారి చేసినట్లయితే పంట ఎటువంటి రోగానికి గురికాకుండా ఉంటుందన్నారు. అలాగే విచ్ కాలేజ్ చేసిన సమయంలో వేప నూనెను వాడినట్లయితే పురుగులు పెట్టిన గుడ్లను నాశనం చేయబడతాయన్నారు. తల్లి పురుగులు ఇట్టి పంటపై గుడ్లు పెట్టడం జరగదన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటలో అగ్గి తెగులు ఉదృతి గమనించడం జరుగుతుంది కనుక సస్యరక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. యూరియా ను అధిక మోతాదులో వాడడం వలన పంట వివిధ రోగాలకు పురుగులు ఆశించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ నానో టెక్నాలజీ నీ ఉపయోగించి దేశీయంగా నానో యూరియాను తయారు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే నానో యూరియా బాటిల్ లో యూరియా శాతాన్ని పెంచుతూ 20% గా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. పంట మొదటి రెండు దఫాలు పై పాటుగా యూరియా బస్తాలను వాడిన తర్వాత మూడు నాలుగు దఫాలను నానో యూరియాను స్ప్రే చేసుకున్నట్టయితే మంచి దిగుబడులను పొందవచ్చు నన్నారు. నానో యూరియాను కేవలం ట్రైసైక్లజోల్ , ఏమమెక్టిన్ బెంజ్యోటే, సిఓసి నీ మినహాయించి అన్ని రకముల పురుగుమందులతో కలపవచ్చునని తెలిపారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ పంటకాలానికి ముందుగా పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగా, జనుము,పిల్లి పెసర వంటి పొలంలో చల్లి పూత వచ్చే సమయానికి నేలలో కలియదున్నడం వలన భూమి పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అచ్యుత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం

**గోదావరిఖని, జనంసాక్షి :**పట్టణంలోని ఎంపీపీఎస్ గాంధీపార్క్ పాఠశాలలో గవర్నమెంట్ హై స్కూల్ కాంప్లెక్స్ స్థాయి రీడింగ్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారి (ఎంఈఓ) జింక మల్లేష్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ మల్లారెడ్డి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదవడం పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ హెచ్ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పఠన నైపుణ్యాలు పునాది వంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ ఎన్.రవి, హెచ్ఎం రాంబాబు, భూమయ్య, సుభద్ర పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో చదవు నైపుణ్యాలను (రీడింగ్ స్కిల్స్) అభివృద్ధి చేయడం మరియు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు పాఠశాల సిబ్బంది, నిర్వాహకులను అతిథులు అభినందించారు.




## ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

**ముస్తాబాద్ మార్చి 18 (జనం సాక్షి )**
ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం మొర్రాపూర్ గ్రామములో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మొర్రపూర్ గ్రామానికి చెందిన భూక్యా యాదగిరి,కవిత దంపతుల కుమారుడు భూక్యా విషాన్(8)బుధవారం ఉదయం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి, సైకిల్ పై వెళ్తున్న క్రమములో కంకర లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొన డము తో విషాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషాన్ మృతితో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకునిదర్యాప్తుచేస్తున్నట్లుఎస్సైగణేష్ తెలిపారు.



## చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు




**చిగురుమామిడి మార్చి 18(జనంసాక్షి):**మండలంలో చిన్న ముల్క నూర్ మోడల్ స్కూల్లో ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా, సంప్ర దాయబద్ధంగా పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ పర్యవేక్షణలో బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యా యు లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉగాది పండుగ షడ్రుచుల సమ్మేళనం – జీవిత పాఠం,?వేడుకల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు. తీపి, పులుపు, చేదు, ఉప్పు, వగరు,కారం వంటి షడ్రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నార?నూతన సంవత్సర ఆకాంక్షలు, విద్యార్థుల పురోగతి మరియు లక్ష్యాలను తెలుపుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో, రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లా డుతూ విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూనే,ఆధునిక విద్యలో రాణించాలని,నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని ఇవ్వా లని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

## స్కై స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)** వేముల వాడలోని సాయి నగర్‌లో ఉన్న స్కై స్కూల్ ఆడిటోరియంలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. తెలుగు నూతన సంవత్సర ంగా భావించే ఉగాది, కొత్త ఆరంభాలకు సంకేతమని, మన జీవితంలో ఆశలు, ఆకాంక్షలకు నాంది పలుకుతుందన్నారు. యుగాది అనే పదం యుగం మరియు ఆది అనే పదాల నుండి వచ్చిందని, ఇది కొత్త కాలానికి శ్రీకారం చుడుతుందని వివరించారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తూ, అందులోని ఆరు రుచులు తీపి,పులుపు,చేదు, కారం,ఉప్పు,వగరు మన జీవితంలోని సుఖదుః ఖాలను సూచిస్తాయన్నారు. ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిం చాలనే సందేశాన్ని ఈ పచ్చడి అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా పంచాంగ శ్రవణం ప్రాముఖ్యత, కొత్త సంవత్సర ఫలితాల విశేషాలను కూడ విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు,నృత్యాలతో ఆకట్టుకున్నారు.

## శ్రీ దుర్గాభవానీ ఆలయంలో చైత్ర మాస వసంత నవరాత్రోత్సవాలు



**కరీంనగర్ రూరల్ మార్చి 18 ( జనం సాక్షి )**కరీంనగర్ నగునూర్ లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో చైత్ర మాస వసంత నవరాత్రో త్సవాలు జరుగుతాయని ఆలయ ఫౌండర్, చైర్మన్ లక్ష్మన్ తెలిపారు. ఈ భాగంగా శ్రీ దుర్గాభవానీ ఫలపంచామృతాభిషేకం, 6గంటలకు అమ్మవారికి మహా హారతి, ధ్వజారోహణం, ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. 19వ తేదీ గురువారం ఉదయం పుణ్యాహవాచనం, కలశ స్థాపన, ఉగాధి పండుగ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, విశేష హారతులు, ప్రత్యేక పూజలు, సాయంత్రం 5గంటలకు ఉగాధి పంచాంగ శ్రవణం జరుగుతుందని ఆయన పెర్కోన్నారు. ఈ నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 8.30కి, సాయంత్రం 7 గంటకు విశేష హారతి, పూజలు జరుగుతాయని. 28వ తేది శనివారం ఉదయం 9 గంటలకు చండీ హోమం, మధ్యాహ్నం మహా పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతా యని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## బండారి పల్లెలోఘనంగా పోచమ్మ బోనాలు



**చిగురుమామిడి మార్చి18(జనంసాక్షి)**కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం రేకొండ గ్రామం పరిధిలో బండారిపల్లె లో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు గ్రామంలో మహిళల ందరూ ఉపవాసం ఉండి అమ్మవారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకు న్నారుమహిళలు, ఆడపడుచులు గ్రామ వీధుల్లో బోనాలు ఎత్తు కొని ఊరే గింపుగా బయలుదేరి డప్పుచ ప్పులతో నృత్యాలు చేస్తూ దీప, దూపనై వేద్యాలు సమర్పించి, కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మ వారికి మొక్కులు సమ ర్పించుకు న్నారు. ఈ వేడుకల్లో భక్తులు, గ్రామప్రజలుఅమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండా లని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు,యువతీ,యువకులు,చిన్నారులు పాల్గొన్నారు

## ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరం




**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో శ్రీ సత్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో బుధవారము ఉచిత ఎముకల బలపరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, గ్రామంలోని 12 మంది వార్డు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్ఎంపీ వైద్యులు సమీర్, గంగాధర్, రామకృష్ణ (బండి), దేశవేణి శ్రీను, పాలడుగు లింగారెడ్డి పాల్గొని గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. మొత్తం 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు గన్నె రాజిరెడ్డి, స్వామి రెడ్డి, బొమ్మెన ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమానికి సహకరించి శిబిరం సజావుగా జరిగేందుకు తోడ్పడ్డారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రాజేష్ నాగమణి మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగి స్తామని తెలిపారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## నానో యూరియా ఉపయోగంపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి వినోద్



**పిట్లం, మార్చి 18(జనం సాక్షి)**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పిట్లం మండలంలో నీ రైతులకు పెట్టుబడి ఖర్చులను తగ్గించి, భూసారాన్ని రక్షించే విధంగా రైతులకు నానో ఎరువుల వాటి ప్రయోజనాలు - వినియోగం పై అవగాహన కార్యక్రమం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వినోద్ మాట్లాడుతూ... సంప్రదాయక గుళికల రూపంలో ఉండే యూరియా, డిఎపి, చల్లడం వల్ల భూమిలోకి ఇంకిపోవడం ద్వారా సగానికి పైగా వృథా అవుతోందని, నానో యూరియా 80-90% సామర్థ్యంతో నేరుగా మొక్క ఆకుల ద్వారా లోపలికి వెళ్లి పోషకాలను అందిస్తుందని వివరించారు. 45 కిలోల బస్తా యూరియా చేసే పనిని కేవలం 500 మి.లీ. నానో యూరియా బాటిల్ చేస్తుందని, దీనివల్ల రైతులకు రవాణా మరియు నిల్వ ఖర్చులు తప్పుతాయని, విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమి గట్టిపడి నిస్సారమవుతోందని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యతను కూడా వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఇస్తున్న భారీ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది తక్కువ పెట్టుబడి, తక్కువ కూలీల ఖర్చుతో నెలకు స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే దీర్ఘకాల లాభదాయకమైన పంట అని ఆసక్తి కల రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్ , ఏఈఓ లు వీణ, సురేష్ రిసోర్స్ పర్సన్ హమీద్, విష్ణువర్ధన్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ హ్యాకథాన్ అథ్లెటిక్స్ క్రీడలకు దరఖాస్తుల ఆహ్వానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనం సాక్షి)**క్రీడల్లో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వరల్డ్ తెలుగు ఐటి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28,29 తేదీల్లో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడి యంలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ హ్యాకథాన్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని క్రీడాకారులు తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అథ్లెటిక్స్ క్రీడల్లో భాగంగా ఆవిష్కరణలు, ఐక్యత,క్రీడా, ప్రతిభకు ప్రతీకగా క్రీడా పోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందనీ అన్నారు. ఆసక్తి గలవారు https: //www.tic kets99. com/e/sports-hackathon codeRPAID తమ వివరా లను నమోదు చేసుకోవాలని లేదా 97365 60909, 63000 57052, 94408 46682 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జిగా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రటరీ శ్రీకాంత్ అభిలాష్ ,మాధవ్,వివేక్ లో ఉన్నారు.

## జెడ్పిహెచ్ఎస్‌లో గ్రామీణ క్రీడా కార్యక్రమం ముగిసింది




**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం, అంతర్గావ్, పాలకుర్తి, కామన్‌పూర్‌లోని 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాలురు, బాలికల కోసం గ్రామీణ క్రీడా కార్యక్రమం 2025?26 విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, జ్యోతినగర్‌లోని జెడ్.పి.హెచ్.ఎస్.లో ఇది ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన యువ క్రీడాకారులు చురుకుగా పాల్గొనగా, ఖో-ఖో మరియు వాలీబాల్ పోటీలు నిర్వహించబడ్డాయి. మొత్తం 1,000 మంది విద్యార్థులు ఈ క్రీడా కార్యక్రమాలలో పాల్గొని, తమ నైపుణ్యాలు, జట్టు స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడింది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ల నుండి సానుకూల స్పందనను పొందింది. గ్రామీణ విద్యార్థులను క్రీడలు, శారీరక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం దీని లక్ష్యం. విద్యార్థులలో పోటీతత్వం, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో గ్రామీణ క్రీడా కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఇటువంటి కార్యక్రమాలు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో యువ క్రీడా ప్రతిభను పెంపొందించడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయి. ఈ కార్యక్రమానికి హెచ్ఓపి చందన్ కుమార్ సమంత హాజరయ్యారు.

## వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు



ముస్తాబాద్ మార్చి 18 (జనం సాక్షి)జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఆదివరాహస్వామి దారికి వీధి దీపాల ఏర్పాటు



మంథని, ( జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయానికి మండల కేంద్రం నుంచి వెళ్లే ప్రధాన రహదారి నుంచి గుడి వరకు గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. విద్యుత్ కాంట్రాక్టర్లు కుక్కల భూమయ్య, గుమ్మడి అంజయ్య, పిల్లి రాజు, చెప్పాల సమ్మయ్య సహకారంతో సంబంధించిన విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయించారు. కాగా బుధవారం సాయంత్రం సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ఆలయ ఈవో కాంతారెడ్డి చేతుల మీదుగా బటన్ ఆన్ చేసి లాంఛనంగా వీధి దీపాలను ప్రారంభించారు. ఎన్నో ఏండ్లుగా విద్యుత్ దీపాలు లేక గుడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలయ ఈవో కాంత రెడ్డి సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ, జీపి సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో సత్తాచాటిన విద్యార్థులకు

### విద్యార్థులకు అభినందించిన :ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్



వీణవంక మార్చి18 (జనం సాక్షి) వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన నర్ల్ష్డ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విద్యార్థులు నవోదయలో సీట్లు సాధించి సత్తాచటగా వారిని స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ అభినందించారు.ఐదవ తరగతికి చెందిన గంపుల శ్రేయన్ 36 వ ర్యాంకు,గంజి శివగణేష్ 54 వ ర్యాంకులు సాధించి నవోదయ ప్రవేశ పరీక్షల్లో సత్తాచాటగా బుధవారం ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి, అభినందించారు.నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సాలూర మండలంలో

### ఓపెన్ జిమ్ పనులు, నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



బోధన్, మార్చి 18 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలో నాలుగు లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన ఓపెన్ జిమ్ పనులను అలాగే మండలంలోని సాలూర, ఫతేపూర్, మందర్న గ్రామాలలో గల నర్సరీలను బుధవారం సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ మేరకు ఓపెన్ జిమ్ పనులను నాణ్యతతో చేపట్టడంతో పాటు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా నిర్మించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలోని నర్సరీలను పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్ కలీంకు పలు సూచనలు చేశారు. నర్సరీలలో షెడ్డులను నిర్మించడంతో పాటు చెట్లకు నీడ కోసం గ్రీన్ మ్యాట్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

### బిజెపి పార్టీ పిలుపుమేరకు బిజెపి వె. సైదాపూర్ మండలశాఖ ఆధ్వర్యంలో నిరసన



సైదాపూర్ మార్చి 18( జనం సాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయిన 6 గ్యారంటీలను అమలు చేయలేదని తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడ్డిన ఆరోగ్యంగా కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు ప్రతి నెల ఇస్తానని చెప్పిన 2500 రూపాయలు,500రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అవ్వ తాతల కు పెన్షన్ పెంపు ఎగనామం పెట్టారని రైతు భరోసాకు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో రూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు పత్తా లేకుండా పోయిందన్నారు.పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు.6.గ్యారెంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్ బీజేవైఎం మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ,వార్డు సభ్యులు తూటి శ్రీనాథ్,యాదగిరి ,మధుకర్,బిజెపి నాయకులు మునిపల అశోక్,ఒద్దాల రఘు,బూత్ అధ్యక్షులు గణేష్ రెడ్డి ,సంతోష్,దొకిడి రాజేశ్వరరావు, ఆనంద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అవగాహన



గోదావరిఖని, జనంసాక్షి :99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం రామగుండం ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలోని యూనివర్సిటీ ఆఫ్ పీజీ కాలేజ్ , గోదావరిఖని , కళాశాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనకజ్యోతి పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికరక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాల గురించి వివరించారు.పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సుమారు 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించబడింది.ఈ కార్యక్రమంలో కళాశాల, ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.మనోహర్ ఆధ్వర్యంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ. కనక జ్యోతి, ఎన్సిస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కోసం

- ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకుల దరఖాస్తుల స్వీకరణ
- సాలూర ఎంపీడీవో శ్రీనివాస్

బోధన్, మార్చి 18 ( జనంసాక్షి ) : రాష్ట్ర ప్రభుత్వం వార్షిక ప్రణాళిక 2025-26 సంవత్సరమునకు స్వయం ఉపాధి పథకాలకు నిజామాబాద్ జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి / యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులని, వ్యవసాయేతర పథకాలకు జూలై 1, 2025 నాటికి 21-50 ఏళ్ళ మధ్య వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 ఏళ్ళ మధ్య వయసు, శిక్షణ పథకాలకు 18-45 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలు మించరాదని, బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా ఉండాలన్నారు. కావలెను. ఇట్టి యాక్షన్ ప్లాన్ లో బ్యాంకు అనుసంధానంతో ఆర్థిక సహాయ పథకములు రవాణా రంగం పథకం క్రింద ఈవీ టూ వీలర్, ఈవీ త్రి వీలర్ లు, వ్యవసాయ పథకముల క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. అభ్యర్థులు ఆన్ లైన్ చేసుకోవటానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం పథకములకు) ఈవీ ద్విచక్ర వాహనాల కోసం ఎస్.సి వ్యవస్థాపకులు/గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. జోమాటో, స్విగ్గి, రాపిడో, ఉబర్ వంటి క్లెయిమ్ చెయ్యడానికి సంబంధింత సర్టిఫికెట్ సమర్పించవాలన్నారు. పట్టాదార్ పాస్ బుక్ (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరముల భూమి అవసరం) బోరువెల్ ఉనికిని మరియు నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధృవీకరణ పత్రం, దివ్యాంగులు (సదరం సర్టిఫికెట్), పాస్ పోర్ట్



సైజ్ ఫోటోలు అవసరమవుతాయన్నారు. గత 5 సంవత్సరాలలో యస్సీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఎటువంటి పథకము లబ్ధిపొందిన వారు అనర్హులన్నారు. అర్హత మరియు ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతి యువకులు నేటి నుండి ఈనెల 24 వ తేదీ లోపు ష్ట్రబిబిజూబ://బిణనీఎఎఎబ.ఇణణ.ణనీల.తి ని వెబ్ సైట్ నందు ధరఖాస్తు ఫారంను జిల్లా యస్సీ కార్పొరేషన్ కార్యాలయం, మొదటి అంతస్తు రూమ్ నెం.102 లో సమర్పించలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు.

# కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి

## పెద్దపల్లి కార్మిక అధికారిని పై కమిషనర్‌కు ఫిర్యాదు

**పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :** పెద్దపల్లి కార్మిక అధికారిని హేమలత తీరుపై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారిణి,వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం హైదరాబాద్‌లోని టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ పమేలా సత్పతికి దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ పెద్దపల్లి కార్మిక అధికారి హేమలత ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసరపు కొర్రీలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ అంశంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా,వారు మందలించినా సదరు అధికారిణి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు.గతంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో విధులు నిర్వహించిన సమయంలో కూడా,కార్మికుల తరఫున మాట్లాడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని,దీనివల్ల ప్రస్తుతం



కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని కైలాసం వివరించారు.కార్మికుల హక్కులను కాలరాస్తున్న కార్మిక అధికారిని తక్షణమే బదిలీ చేయాలని,పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను కార్మికులకు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు,తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమం చేస్తాం:నీలం చినరాజులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై ఉద్యమం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, రైతు వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, స్కాలర్ షిప్ లు, ఫీజు రియాంబర్స్ మెంట్ సకాలంలో మంజూరు చేయటం లేదని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, అర్హులైన వృద్ధులు, వికలాంగుకి, వితంతువులకు పింఛన్లు చెల్లించాలని, ఇల్లు లేని వారికి ఇళ్లు ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో క్రమం తప్పకుండా చెల్లించాలని, బీజేపీ ఆధ్వర్యంలో గత సోమవారం అన్ని మండల కార్యాలయాలలో ధర్నా నిర్వహించి, వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, 20 వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని, 23 రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఉద్యమం ఆగదని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విధేయతకు దక్కిన హోదా

## - పెద్దపల్లి ఎమ్మెల్యే జయ రమణ రావుకు ప్రభుత్వ విప్

**సుల్తానాబాద్,మార్చి 18 (జనంసాక్షి) :**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వ విప్‌గా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే విజయ రమణా రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలలో సీఎం రేవంత్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటున్న విజయరమణారావు విధేయతకు ప్రభుత్వ విప్పుగా అవకాశం కల్పించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా హర్షాభిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితు డుగా విజయ రమణారావు ఉండడంతో ప్రభుత్వ విప్ పదవి వరించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పదవికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.



# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను అధ్యాపకులు వివరించారు."ఉగాది" అనగా నూతన సంవత్సరానికి ఆరంభమని, ప్రకృతి మరియు కాలచక్రంలో చోటుచేసుకునే మార్పులను అనుసరించి ఈ పండుగను జరుపుకుంటామని పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలియజేశారు.ఉగాది పండుగలో ముఖ్యమైన ఉగాది పచ్చడి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, దానిలోని పదార్థాలు జీవితం లోని ఆనందం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం వంటి అనుభవాలకు ప్రతీకలని చెప్పారు.అనంతరం విద్యార్థుల చేతనే ఉగాది పచ్చడిని తయారు చేయించి, అందరికీ పంపిణీ చేశారు.ఇంకా,ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఉగాది పాటలు, భక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్,కరస్పాండెంట్ రజిని మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నవోదయ సీటు సంపాదించిన కృష్ణవేణి విద్యార్థులు




**రుద్రంగి మార్చి 18 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు మంగళవారం జవహర్ నవోదయ విద్యాలయ సమితి చొప్పదండి వారు ప్రకటించిన ఆరవ తరగతి ప్రవేశ ఫలితాల్లో మండల కేంద్రం విద్యార్థులు అల్లూరి ఆరాధ్య తండ్రి గంగారెడ్డి, ఎర్రం శవాన్ష్ తండ్రి రాజేందర్ ఉత్తమ ప్రతిభ రిచి ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్ర గంగా నరసయ్య, పడాల సురేష్, ఇద్దరు విద్యార్థులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ హరినాథ్ మాట్లాడుతూ... గతంలో కూడా మా పాఠశాల విద్యార్థులు నవోదయ సీట్లు సాధించారని నేడు ప్రకటించిన ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎన్నిక కావడం చాలా అలా సంతోషదాయకమని ఇట్టి విద్యార్థులు మిగతా విద్యార్థులకు మార్గదర్శం అని అన్నారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి మానవ జీవితంలో కూడా అనేక అనుభవాలతో కూడుకున్నదని రానున్న పరాభవనామ సంవత్సరం లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి పల్లవి స్కూల్(సిబిఎస్ఇ)లో ఉగాది వేడుకలు





**పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి స్కూల్(సీబీఎస్ఇ)లో బుధవారం ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పండుగకు ప్రత్యేక వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల కారస్పాండెంట్ ఎల్ శోభారాణి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఉగాది పచ్చడిని పాఠశాలలోనే సిద్ధం చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని వివిధ అనుభవాలను సూచిస్తాయని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు :
తీపి (బెల్లం) –ఆనందం, సంతోషం,చేదు (వేప పువ్వు) –దుఃఖం, కష్టాలు,పులుపు (చింతపండు) –ఆశ్చర్యం, అనుభవాలు,కారం (మిరపకాయ) – కోపం, ఉద్రేకం,ఉప్పు – ఆసక్తి, జీవన రుచులు, వగరు/కషాయం (మామిడి ముక్కలు) – ఆశలు, కొత్త ప్రారంభాలు : ఈ ఆరు రుచులు మన జీవితంలో సుఖ–దుఃఖాలు, అనుభవాలు, భావోద్వేగాలు అన్నీ కలిసే ఉంటాయని, వాటిని సమతుల్యంగా స్వీకరించడం జీవన సారమని విద్యార్థు లకు వివరించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగకు మరింత అందాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పాఠశాల నిర్వహణ పేర్కొంది.ఈ ఉగాది వేడుకలు పాఠశాల ఆవరణలో ఉత్సాహ భరితంగా, సాంస్కృతిక వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

## చిప్పలపల్లి అడవుల్లో మంటలను ఆర్పిన డిఎస్పి సిబ్బంది

**ముస్తాబాద్ మార్చి 18 (జనంసాక్షి)**



ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ ఆఫీసర్లు అడవి కి రక్షణ కల్పిస్తూ కాలుతున్న మంటలను చూసిన సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తన సిబ్బందితో కలిసి అగ్నిమాపక సిబ్బంది కోసం వేచి చూడగా రాలేకపోయేసరికి. స్వయాన మంటలను ఆర్పేందుకు రంగంలోనిదిగారు సొంత సిబ్బందితో భారీ వృక్ష సంపద కాలిపోకుండా రక్షణ కల్పించిన డి.ఎస్.పి నాగేంద్ర చారి అడవిలో వన్యప్రాణులు చిన్న జీవులు పక్షులు సురక్షితంగా బయటపడ్డాయి. అడవికి రక్షణ కల్పిస్తూ చెట్లను పూర్తిగా కాలిపోయి మళ్లీ భూమిపై వృక్షం పుట్టకొండ నశించిపోతుంది నశించి పోతేనే. ఒక సంకల్పంతో డిఎస్పి గారు తన సిబ్బందితో మంటలను ఆర్పడం జరిగింది.

# కోట పబ్లిక్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

## విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సాంప్రదాయాలను కొనసాగించే బాధ్యత తీసుకోవాలి..

## కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి

**కరీంనగర్, మార్చి 18 (జనంసాక్షి) :**
కరీంనగర్ నగరంలోని రేకుర్తిలో గల కోట పబ్లిక్ స్కూల్లో బుధవారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఉగాది సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మామిడి తోటలు, రంగవల్లులు, పూలతో అలంకరించిన పాఠశాల ప్రాంగణం పండుగ శోభను మరింత పెంచింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ...




ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కొత్త సంవత్సరాన్ని ఆశావాదంతో, సానుకూల దృక్పథంతో ఆహ్వానించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలను కాపాడే బాధ్యత తీసుకోవాలని కోట విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ డి.అంజిరెడ్డి సూచించారు. ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరిస్తూ జీవితంలో వచ్చే తీపి, చేదు అనుభవాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని డాక్టర్ డి.అంజిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది పండుగకు సంబంధించిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఉగాది పచ్చడి తయారీ, పంచాంగ శ్రవణం వంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించారు. చిన్నారులు చెప్పిన పంచాంగ శ్రవణం అందరినీ ఆకర్షించింది. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యులు సమాజానికి కనిపించే దైవాలు

## ఫేర్వెల్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కళాభారతిలో నిర్వహించిన మెడికల్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారికి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ప్రసంగించిన షబ్బీర్ అలీ, వైద్య విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, బుధవారం మీ జీవితంలో ఒక కీలక మైలురాయి. మీరు సాధించిన విజయం మీ కుటుంబ సభ్యులు, గురువులు మరియు కామారెడ్డి జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు.డాక్టర్ అంటేనే ప్రజలకు కనిపించే దైవం. రోగి బాధలో ఉన్నప్పుడు అతనికి ముందుగా కనిపించేది డాక్టర్ ముఖమే. కాబట్టి మీరు కేవలం ఉద్యోగం చేయడం కాదు, సమాజానికి సేవ చేసే మహోన్నత వృత్తిలోకి అడుగుపెడుతున్నారు అని అన్నారు.వైద్యులు తమ వృత్తిలో సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఒక చిరునవ్వుతో ఇచ్చే సేవ, ఒక మంచి మాటతో ఇచ్చే ధైర్యం అనేక




ప్రాణాలను కాపాడగలవు అని అన్నారు.కామారెడ్డిలో చదివిన విద్యార్థులు ప్రపంచస్థాయికి ఎదగగల సామర్థ్యం కలవారని, తమ ప్రతిభతో జిల్లాకు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ప్రాక్టీస్ చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ నాగేశ్వరరావును ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అలాగే వైద్య విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలని, వైద్య శాస్త్రంలో మారుతున్న పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం అవసరమని తెలిపారు. తల్లిదండ్రుల త్యాగాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని మరువకుండా, వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యాబోధన చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, వారి కృషి వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు.ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా వైద్య విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలను అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, వారు చదివిన కళాశాల పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వాల్య రాథోడ్, మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్,పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వీణవంక లో అకాల వర్షానికి

# నేల కొరిగిన మొక్కజొన్న

**వీణవంక మార్చ్18 (జనంసాక్షి)**
వీణవంక మండలంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి మండలములోని నర్సింగపూర్, తోపాటు ఆయా గ్రామములో మొక్క జొన్న పంటలు,వరి పంటలు నెలకొరాగాయి.ఇదిలా భారీ వర్షానికి వరద నీరు ఇండ్లల్లో కి చేరడం ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.వర్షానికి దెబ్బతిన్న మొక్క జొన్న,వరి పంటలకు ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి రైతులకు ఆదుకోవాలని నష్టపోయిన మండల రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.




## పిట్లం లో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**పిట్లం మార్చి 18(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పీ వీ వ్యాక్షన్ ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణె ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ... పిల్లల తల్లిదండ్రులు తప్పకుండా తమ బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు. 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు కు ఈ టీకాలు వేయించాలని తెలిపారు. ఈ టీకా వేసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ సర్వేకల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ హెచ్ పీ వీ టీకా సురీక్షితమైనదని దేశ వ్యాప్తంగా వైద్య నిపుణులు సూచిస్తున్న సమర్థవంతమైన రక్షణాత్మక టీకాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లి కార్జున్ స్థానిక సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ అవేజ్, మండల వైద్యాధికారులు శృతి, అర్జున్, ఆరోగ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను నిండా ముంచుతున్న ఆర్టీసీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)**
కామారెడ్డి డిపోకు చెందినటువంటి నాన్ స్టాప్ డీలక్స్ బస్సును బుధవారం ఉదయం ప్రయాణికులు ఇద్దరు ఆసుపత్రికి వెళ్లడం జరిగింది , కామారెడ్డి నుండి జేబీఎస్ కు 500 రూపాయల టికెట్ కొన్నారు,సాయంత్రం నాలుగు గంటలకు నాన్ స్టాప్ డీలక్స్ బస్సు జూబ్లీ టు కామారెడ్డికి బస్సు 680 రూపాయలు టికెట్ కొట్టారు, దీనితో బస్సులో కూర్చున్నటువంటి ప్రయాణికులు ఇదేంది అని అడిగితే మాకు తెలియదని సమాధానం చెబుతూ పండుగ పూట బస్ టికెట్ రేట్లు పెరిగినాయని ఇంకొక సమాధానం చెబుతూ దాటవేశారు. ఇదేం దోపిడీ ఇలా ప్రయాణికులను నిండా మంచుతున్న ఆర్టీసీ, ప్రయాణికులను గొర్రెలను చేస్తున్నటువంటి ప్రభుత్వం అని దుయ్యబట్టారు.






# ప్రోటోకాల్ పాటించకుండా అవమాన పరిచారు

## జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ కి ఫిర్యాదు చేసిన మంథని 6వ కౌన్సిలర్ శ్రీలత

**మంథని, (జనంసాక్షి) :**
ప్రోటోకాల్ ఉల్లంఘించి బీసీ మహిళ కౌన్సిలర్ ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇటీవల మంథని మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో 6వ వార్డు బోయినపేట్ కౌన్సిలర్ గా 474 ఓట్ల భారీ మెజారిటీతో జిల్లా స్థాయిలో అధ్యధిక రికార్డు మెజార్టీతో గెలుపొందానని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో ఈ నెల 17వ తేదీ న మంగళవారం మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో 6వ వార్డు పరిధిలోని బోయిని పేట్ తెనుగు వాడ, గొల్ల గూడెం, దుబ్బగూడెం లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారని, కానీ 6వ వార్డు కౌన్సిలర్ అయిన నాకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘించి ఒక బీసీ మహిళ ప్రతినిధినైనా నన్ను కావాలనే తీవ్రంగా అవమానించారని ఫిర్యాదు లో వాపోతున్నారు. అయినా నాకు సమాచారం తెలియగానే ఉదయం నుండి సాయంత్రం వరకు మున్సిపల్ పరిశుద్ధ కార్మికులతో దగ్గరుండి పనులు చేయించుకుంటూ ఉంటున్నానని, బోయిన్ పేటలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ కార్యాలయం నుండి అధికారికంగా ప్రెస్ నోట్ రిలీజ్ చేశారని, కానీ అందులో ప్రజలతో ఎన్నుకోబడ్డ నన్ను విస్మరించి ఉద్దేశపూర్వకంగానే నా పేరు రాయకుండా నాపై పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి భర్త పేరు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లను, బీఆర్ఎస్ నాయకున్ని కాంగ్రెస్ నాయకులను వారి పేర్లను మాత్రమే పెట్టి నన్ను తీవ్రంగా అవమానించారని, ఈ కార్యక్రమంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకొని దయచేసి ఇక నుండి ప్రోటోకాల్ ఉల్లంఘించకుండా



చూసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదు చేసినట్లు కౌన్సిలర్ శ్రీలత తెలిపారు.

### గోదావరిఖనిలో సివిల్ సప్లై అధికారుల తనిఖీ..

గోదావరిఖని, జనంసాక్షి :
సివిల్ సప్లయి అధికారులు గోదావరిఖని ప్రాంతంలో వివిధ హోటళ్లలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 5 సిలిండర్లను సీజ్ చేశారు. 5 హోటళ్ల పై కేసులు నమోదు చేశారు.




### కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కంప్యూటర్ శిక్షణ లో ఆసక్తి కలిగిన యువతీ యువకులకు ఎన్ టి పి సి సి ఎస్ ఆర్ -సిడి ఆధ్వర్యంలో డి జి సి ఎ, ట్యాలీ అండ్ జీఎస్టి కోర్సులు నిర్వహించనున్నారు. కంప్యూటర్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్టిపిసి యాజమాన్యం తెలిపింది. ఆసక్తి గల వారు క్రింది నంబర్లను సంప్రదించి తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించింది. నమోదుకు చివరి ఈ నెల 30, సంప్రదించవలసిన నంబర్లు: చిలుముల శంకర్ ? 9794180335, గోపు కార్తిక్ ? 8106044670 నంబర్లలో పూర్తి వివరాలకు సంప్రదించాలని ఎన్టిపిసి యాజమాన్యం కోరింది.



### కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతి పత్రాలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మహనీయుల విగ్రహాలను ప్రతిరోజు శుభ్రపరచాలని, గురుకుల విద్యార్థులకు వాటర్ ఫ్రిడ్జ్ లు అందించాలనీ, రామగుండం కార్పొరేషన్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిబాపూలే మహనీయుల విగ్రహాలు దుమ్ముతో ధూళితో ఉన్నాయని, విగ్రహాల వద్ద వాటర్ ఫౌంటన్ లు పనిచేసే విధంగా చూడాలని కవంపల్లి సతీష్ అవినీతి పత్రాలు సమర్పించారు. రామగుండం మహిళా గురుకుల కళాశాలకు వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేస్తామని అడిషనల్ కలెక్టర్ , కమిషనర్ అరుణశ్రీ తెలిపారని త్వరగా ఏర్పాటు చేయాలని అలాగే కార్పొరేషన్ లోని అన్ని గురుకుల కళాశాలలో ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు వేసవికాలం కాబట్టి విద్యార్థులకు దాహార్తి తీరే విధంగా వాటర్ ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేయాలని, రామగుండం కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి సతీష్ రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, అడిషనల్ కలెక్టర్ రామగుండం కార్పొరేష న్ కమిషనర్ అరుణశ్రీ కలిసి కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన మేయర్ మహంకాళి స్వామి కమిషనర్ అరుణశ్రీ మాట్లాడుతూ విగ్రహాలను విగ్రహాల పరిశ్రమ ప్రాంతాలు ప్రతిరోజు శు భ్రపరుస్తామని విద్యార్థులకు చల్లటి నీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. స్పందించిన మేయర్, కమిషనర్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గురుకుల పేరెంట్స్ కమిటీ ద్వారా కవ్వంపెల్లి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



### రంజాన్ పండుగా సందర్భంగా పేద ముస్లిం లకు ఈద్ క తోఫా గిఫ్ట్

**కరీంనగర్ క్రైమ్ మార్చి 18 (జనంసాక్షి)**
రంజాన్ పండుగా సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున పేద ముస్లిం లకు ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్ లను శాంతినగర్(15), కొత్త పల్లి (17,18), సాల్ నగర్(19)వ డివిజన్ లలో కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి అజీం ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ చేయడం జరిగింది. ముస్లింలు రంజన్ పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈద్ క తోఫా గిఫ్ట్ ప్యాక్ తెలంగాణ వ్యాప్తంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బబి సెల్ ప్రెసిడెంట్ శ్రావణ్ నాయక్, డివిజన్ కార్పొరేటర్ పిట్టల జ్యోతి, నూర్ జమీర్ వాజిద్, గడ్డం శ్రీను, హనుమంత రెడ్డి, ఖాజా ఖాన్, జి రమేష్, రాజ్ కుమార్, వాసు, రాజు, వికార్ సర్దార్, నేహాల్, అహ్మద్ కలిముద్దీన్, ఎండీ చాంద్, ఆరిఫ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

### ఇద్ కా తోఫా పంపిణీ కార్యక్రమం

**ముస్తాబాద్ మార్చి 18**
**(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రామచంద్రం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ కానుకగా ముస్లిం పేద మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ సాంప్రదాయాలకు అనుగుణంగా ఈద్ ముబారక్ ఈద్ కా తోఫా లో అందించారు. చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, నామపూర్ సర్పంచ్ మాదస్ అనిల్, టరరు ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సాదుల్ పప్ప , ఎండి మునాఫ్, ఆర్ఐ రఘు, శ్రీనివాస్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



### ఆసాం రైఫల్ రెజిమెంట్ (బిఎస్ఎఫ్) కు స్థలం పరిశీలన



**గన్నేరువరం, మార్చి 18 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలకేంద్రంలోని గ్రామ శివారులో సర్వే నంబర్ 179 ప్రభుత్వ భూమి స్థలాన్ని బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పరిశీలించారు. ఆసాం రైఫల్ రెజిమెంట్ (బిఎస్ఎఫ్) కోసం స్థలం పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. స్థలం పరిశీలనలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్, తాసిల్దార్ కె. కనకయ్య, ఏడి.డిఐ, మండల సర్వేయర్ గారాలు పాల్గొన్నారు.

### అలరించిన ముందస్తు ఉగాది వేడుకలు..

**ముత్తారం మార్చి 18(జనంసాక్షి)**
ముత్తారం మండల జిల్లాలపల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకలు అలరించాయి.విద్యార్థులు తెలంగాణ తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కుల్ల రాజేందర్ విద్యార్థులతో షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు.ఈ కార్యమానికి స్థానిక సర్పంచ్ గడ్డం రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రాముఖ్యతను సంప్రదాయలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్ లో ఘనంగా ఉగాది వేడుకలు

**కరీంనగర్, మార్చి 18 (జనంసాక్షి) :**
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం రోజు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంప్రదాయ వస్త్రధారణలో ఆసుపత్రి సిబ్బంది కార్యక్రమానికి హాజరై పండుగ వాతావరణాన్ని ప్రతిబింబింప చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది స్వయంగా తయారు చేసిన షడ్రుచుల ఉగాది పచ్చడితో పాటు పలు రకాల పిండి వంటలను అందరికీ పంపిణీ చేశారు. జీవితం లోని సుఖదుఃఖాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... తెలుగు నూతన సంవత్సరంలో అందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు



ప్రజల ఆత్మీయత, ఐక్యతకు ప్రతీక అని, కొత్త ఆరంభాలకు నాంది పలికే పర్వదినమని పేర్కొన్నారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం చేయడం, కొత్త సంకల్పాలు చేసుకోవడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం వంటి సంప్రదాయాలు తెలుగు సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ పండుగ ద్వారా మన సంస్కృతి, విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ ఆర్ ఈశ్వర్, ఆపరేషన్ మేనేజర్ సాయి చరణ్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో విద్యుత్ అంతరాయం కలగకూడదు
## ఎస్.ఈ. రవీందర్ ఆదేశం

**కరీంనగర్ క్రైమ్ మార్చి 18 ( జనం సాక్షి )**
కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో సర్కిల్ రివ్యూ మీటింగ్ జరిగినది. ఈ సమావేశంలో సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఆర్.రవీందర్ వివరిస్తూ వేసవి కార్యచరణ ప్రణాళిక త్వరగా పూర్తి చేయాలని ఏఈలకు మరియు ఏడీలకు ఆదేశించడం జరిగింది. పోల్ సంఖ్య నెంబరు వేసి ఆన్లైన్లోనే జిఐఎస్ కోఆర్డినేటర్స్ తో డిజిటలిజషన్ చేయాలని ఏఈలు, ఏడీఈలు ఆదేశించారు. వ్యవసాయ కనెక్షన్లు దరఖాస్తు వెంటనే సర్వీసు రిలీజ్ చేయాలని ఏఈ లకు ఆదేశించారు. కొత్త కనెక్షన్ మీటర్ దరఖాస్తు రెండు లేదా మూడు రోజులలో మీటరు బిగించి సర్వీసు రిలీజ్ చేయాలని ఏడీలకు, ఏఈ లకు ఆదేశించారు. లైన్ పనులు మరియు ట్రాన్స్ఫార్మర్ చార్జ్ అయినచో వెనువెంటనే వర్క్ ఆర్డర్ క్లోజ్ చేయాలని ఏఈ లను ఆదేశించారు.ప్రజా బాట ప్రోగ్రాం మంగళవారం, గురువారం, శనివారం తమ సెక్షన్ పరిధిలో ఉన్న సిబ్బందిని తో అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని అదే రోజు ఆ సమస్యల్ని పరిష్కారం చేయాలని ఆదేశించడం జరిగింది. వినియోదారులకు అంతరాయాలు లేకుండా 11 ఐం,33ఐం ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థను త్వరగా పూర్తిచేసి వేసవి కాలంలో నిరంతర విద్యుత్ ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. వాట్సప్ చాట్ బాట్ 7901628348 నెంబరు విద్యుత్ సమస్యలపై పరిష్కారానికి ఉపయోగపడుతుందని దీనిని వినియోగదారులకు ఉపయోగించుకోవాలని ప్రచారం చేయాలని కోరారు. 1912 ఫోన్ ద్వారా వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



## కుర్నాపల్లి అబ్బయ్య దర్గా
## బాధ్యతలను అప్పగించిన వక్ఫ్ బోర్డు అధికారులు

**ఎడపల్లి, మార్చి 18 ( జనంసాక్షి ) :**
ప్రసిద్ధిగాంచిన ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ శివారులోని అబ్బయ్య దర్గా పూర్తి బాధ్యతలను బుధవారం గ్రామానికి చెందిన షేక్ జావీద్, ఇస్మాయిల్ లకు వక్ఫ్ బోర్డు అధికారులు, మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో అందించారు. ఈ మేరకు వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సద్దాం, ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, ఎస్సై ముత్యాల రమ ల సమక్షంలో దర్గా పూర్తి బాధ్యతలను, దర్గాకు సంబంధించిన అన్ని హక్కులను అప్పచెపుతూ రాతపూర్వకంగా అందించారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి సర్పంచ్ పరిగె సాయిలు, గ్రామస్తులు సంజయ్, గాంధారి హనుమంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి పరమేశ్వర కళ్యాణంలో పాల్గొన్న
## వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ క్రైమ్ మార్చి 18 జనంసాక్షి**
కరీంనగర్ పాత బజార్ శివాలయంలో బుధవారం జరిగిన పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివార్లకు రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు పురాణం మహేశ్వర శర్మ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, ఆకుల నందిని ఉదయ్ కాంగ్రెస్ నాయకులు జల్లోజు శ్రీనివాస్ రేగొండ సందీప్ దుగ్గు మహేందర్ పోరెడ్డి శ్రీధర్, పోరండ్ల రమేష్ వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన
## జిల్లా పాలనాధికారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 18 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం, తదితర వాటి పై ఆరా తీశారు.ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన
## విద్యార్థిని సాన్వికి సన్మానం

**మల్లాపూర్ మర్చి 18(జనంసాక్షి )**
మల్లాపూర్ మండలం ధామరాజ్పల్లి గ్రామంలోని కేరళ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న భుక్య సాన్వి జవహర్ నవోదయ విద్యాలయం లో 2026?27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి గాను సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనిల్ సింగ్, ఉపాధ్యాయులు సాన్విని సన్మానించి అభినందించారు. కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఆమెను ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీస్సులు తెలిపారు.



## రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి

**సైదాపూర్ మార్చి 18 (జనం సాక్షి)**
సైదాపూర్ మండలం లోని గుండ్లపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగు పడి ఒక పాడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు రచ్చ రాజు చెందిన ఆవు పొలం పక్కనే ఉన్న కొట్టంలో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఆవు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిందని బాధితుడు తెలిపారు.ఈ పాడి ఆవు విలువ సుమారు రూ.90,000 ఉంటుందని, కుటుంబ ఉపాధికి ప్రధాన ఆదాయ వనరుగా ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యంతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న తనలాంటి రైతులకు ప్రభుత్వం నుంచి తక్షణంగా ఆర్థిక సాయం అందించాలని ఐలయ్య కోరారు.గ్రామస్థులు ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందించాలన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలి

**పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు**

**మల్లాపూర్, మర్చి 17(జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు వేణు అన్నారు. బుధవారం మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.17 వేల విలువ గల ప్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్ ను వీడీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అన్నిరకాల సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగు నీరు అందించేందుకు ముందుకు వచ్చిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వీడీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొండ్ల రాజేశ్వరి, ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, వీడీసీ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమృద్ధిగా అందుబాటులో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు

## ◆ భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకోవద్దు ◆ కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :**
జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసర ఆందోళన చెందవద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మన జిల్లాలో గత రెండు రోజులలో సరాసరి కంటే 40% అధికంగా గ్యాస్ సిలిండర్ బుకింగ్ జరిగాయని, ప్రజలు భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుక్ చేయవద్దని కలెక్టర్ కోరారు.3 నుంచి నాలుగు రోజుల వ్యవధిలో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సమృద్ధిగా గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులో ఉందని, గ్యాస్ సిలిండర్ స్టాక్ అంశాన్ని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని ప్రజలు అనవసర భయాందోళనలకు గురి కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఎల్.పి.జి సిలిండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసి 29 సిలిండర్స్ సీజ్ చేయడం జరిగింది.జిల్లాలో 15 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని వాటి డెలివరీలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబరు 08728 224045ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.గృహ సంబంధిత అవసరాలకు సరఫరా చేసే ఎల్.పి.జి సిలిండర్లను ప్రతి రోజు ఆర్డీఓలు, తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షిస్తున్నారని,ఎల్.పి.జి సిలిండర్ల సరఫరా పై వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు, వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నారాయణపూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు

**సుల్తానాబాద్,మార్చి 18(జనంసాక్షి) :**
మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఇటీవల నిర్మించిన ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అంబేద్కర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల నడుమ భక్తులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు తలపై అలంకరించిన బోనాలు మోసుకుంటూ ఆలయానికి చేరుకోవడం ఆకట్టుకుంది. ఊరంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తి పరవశంతో కళకళలాడింది.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మహామంగళహారతులు అందించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొలవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు,మహిళాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బోనాలు జరుపుకున్నారు.



# వాసవి స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని వాసవి స్కూల్‌లో బుధవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు నూతన సంవత్సరం అయిన లిలిశ్రీ పరాభవ నామ సంవత్సరంలిలి ప్రారంభం గురించి వివరించారు.ఉగాది పండుగ ప్రత్యేకతలను తెలియజేస్తూ, ఉగాది పచ్చడి యొక్క ప్రాముఖ్యత, పంచాంగ శ్రవణం గురించి ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని, తెలుగు సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి స్కూల్ చైర్మన్ లిలిపాంపాటి శ్రీకాంత్‌లిలి పాల్గొని, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు మానస,శ్వేత, కృష్ణవేణిలి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ◆ 3 నెలలో స్విమ్మింగ్ పూల్, 2 నెలలో బ్యాడ్మింటన్ కోర్టు పూర్తి ◆ పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,మార్చి 18(జనంసాక్షి) :
అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాయ్స్) జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్మిస్తున్న ఈత కొలను (స్విమ్మింగ్ పూల్) పనులను, వ్యవసాయ మార్కెట్ లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఐ.టి.ఐ లో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేసి 3 నెలలో అందుబాటులో తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు కాంప్లెక్స్ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో ఏఈ నరేష్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

